క్లుప్తంగా

6న ఉచిత యాంటీ రేబిస్ టీకాలు

ప్రొద్దుటూరు : స్థానిక పశువైద్యకళాశాలలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఈనెల 6న పెంపుడు జంతువులకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు వేయనున్నట్లు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.అనూష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెంపుడు జంతువుల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కోరారు.

10 వరకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

ప్రొద్దుటూరు : స్థానిక వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజిలో ఏపీఈఏపీసీఈటీ-2024 కౌన్సెలింగ్ హెల్ప్ లైన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు సెంటర్ కోఆర్డినేటర్ ఆచార్య కె.వెంకటరమణయ్య తెలిపారు. గురువారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీ నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ ప్రక్రియ ఈనెల 10వ తేదీ వరకు కొనసాగుతుందని, సర్టిఫికెట్ల పరిశీలన ఆన్‌లైన్‌లో జరుగుతుందని తెలిపారు. రిజిస్టర్ మొబైల్‌కు వచ్చే మెసేజ్‌లను గమనించి సందేహాలు ఉంటే హెల్ప్‌లైన్ సెంటర్‌కు వచ్చి నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు.

ఆలయ భూములకు రూ.3.92 లక్షల ఆదాయం

రాజుపాళెం : మండలంలోని పగిడాల గ్రామంలోని శ్రీచెన్నకేశవ, ఈశ్వర, ఆంజనేయస్వామి దేవస్థానాల భూములకు గురువారం పర్యవేక్షణ అధికారి నరసింహాసింగ్, ఈఓ రామచంద్రాచార్యుల ఆధ్వర్యంలో ప్రొద్దుటూరులోని నారాయణ రంగయ్యగారి సత్రంలో వేలం పాట నిర్వహించారు. మొత్తం 41.47 ఎకరాలకు వేలం పాట నిర్వహించగా రూ.3,92,100 ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. భూములను దక్కించుకున్న హెచ్చు పాటదారులు పంటలు పండించుకోవచ్చునని పేర్కొన్నారు. సీనియర్ అసిస్టెంట్ రంగేశ్ రెడ్డి, ఆయా గ్రామాల్లోని రైతులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు

కాశినాయన : విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ఎంఈఓ నిర్మల పేర్కొన్నారు. గురువారం మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించి ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు వాకా చంద్రశేఖర్, మహేష్ కుమార్, సురేష్‌కుమార్, విజయలక్ష్మి, పరిమళజ్యోతి పాల్గొన్నారు.

జాగ్రత్తలతో డయేరియా నివారణ

ప్రొద్దుటూరు క్రైం : జాగ్రత్తలు తీసుకోవడం వలన డయేరియాను నివారించవచ్చని కల్లూరు పీహెచ్‌సీ డాక్టర్ మహాలక్ష్మి తెలిపారు. అతిసారం అనేది పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయసుల వారికి వచ్చే సాధారణ వ్యాధి అన్నారు. స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కల్లూరు జెడ్పీహైస్కూల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హోమియో వైద్యుడు మునిరాంప్రసాద్, పాఠశాల హెచ్ఎం సురేష్‌బాబు, పీహెచ్ఎన్ అరుణమ్మ, సూపర్‌వైజర్ విజయకుమారమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు వివేకానందుడు

కాశినాయన : స్వామి వివేకానందుని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఓబుళాపురం సమీపంలోని వివేకానంద సేవాశ్రమంలో స్వామి వివేకానంద 122వ వర్ధంతిని నిర్వహించారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వివేకానందుని ఆదర్శంగా తీసుకొని యువతరం సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సంస్థ ప్రతినిధులు లక్ష్మిరెడ్డి, నాగభూషణం, శేషగిరిరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఐ ధర్నా

పోరుమామిళ్ల: పోరుమామిళ్ల ప్రధాన రహదారిలో డివైడర్ ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ మాట్లాడుతూ అసంపూర్తి పనులతో ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. కాంట్రాక్టర్, ఆర్అండ్‌బీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. సీపీఐ నాయకులు కేశవ, సుబ్బారెడ్డి, ఫిరోజ్, రమణ, జాకోబ్, చెన్నయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు మడూరులో వైద్య శిబిరం

చాపాడు: మండల పరిధిలోని మడూరు గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డా.రాజేష్‌కుమార్ తెలిపారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తెలుగుజాతి పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన 'అల్లూరి'

ఎమ్మెల్యే డాక్టర్ సుధ
ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



బద్వేలు అర్బన్ : అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ



పోరుమామిళ్ల: అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : స్వాతంత్ర్య సమరంలో బ్రిటీష సామ్రాజ్యవాదులపై సాయుధ పోరాటం సాగించి తెలుగుజాతి పౌరుష ప్రతాపాలను ప్రపంచానికి చాటిచెప్పిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకుని గురువారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అల్లూరి మన్యం ప్రజలతో కలిసి పోరాటాలు సాగించారని కొనియాడారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆయన పేరుతో ప్రత్యేకంగా జిల్లాను ఏర్పాటు చేశారని తెలిపారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, కన్వీనర్ యద్దారెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో..

అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా స్థానిక పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ గౌరవ సలహాదారుడు పుల్లంరాజు, అసోసియేట్ అధ్యక్షులు గంజికుంటపుల్లయ్య, కార్యదర్శి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి పిచ్చయ్య పాల్గొన్నారు.

అల్లూరి మహోజ్వల శక్తి

ప్రొద్దుటూరు : స్వాతంత్ర్యోద్యమంలో అల్లూరి సీతారామరాజు ఒక మహోజ్వల శక్తి అని వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.నాగరాజు తెలిపారు. గురువారం స్థానిక వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజిలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో అల్లూరి సీతారామరాజుది ఒక ప్రత్యేక అధ్యాయం అని, సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి 27 ఏళ్లకే తన ప్రాణాలను అర్పించారని కొనియాడారు. కళాశాల డీన్ ఆచార్య డాక్టర్ కేవీ రమణయ్య, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఆచార్య జయచంద్రారెడ్డి, ఆచార్య జయరామిరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విప్లవ వీరుడు అల్లూరి

అట్లూరు : విప్లవ వీరుడు అల్లూరి సీతామరాజు అని అట్లూరు గ్రంథాలయ అధికారి సుధాకర్ పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం స్థానిక జిల్లా పరిషత్ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులతో కలసి అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. రచయిత జింకా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిపై పోరాటాలు చేసి మన్యం దొరగా పేరు గడించారన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాజశేఖరరాజు, అధ్యాపకుడు శివశంకర్, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అల్లూరి జయంతి

పోరుమామిళ్ల: స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని గురువారం పోరుమామిళ్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా గోవిందరెడ్డి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కొరకు బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి నిలిచారన్నారు. అంతటి గొప్ప నాయకుని పేరు చిరస్థాయిగా ఉండేందుకు ఓ జిల్లాకు ఆయన పేరు పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌ఆర్‌డీ మాజీ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, సీనియర్ నాయకుడు పంగా గురివిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నరసింహులు, హుసేన్‌పీర్, సాయి నారాయణరెడ్డి, నాయకులు పిచ్చిరెడ్డి, చిన్న గురప్ప, రమణయ్య పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : అల్లూరి సీతారామరాజు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు



అట్లూరు : గ్రంథాలయంలో అల్లూరి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



ప్రొద్దుటూరు కల్చరల్ : అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఘనంగా వంగవీటి రంగా జయంతి

బద్వేలు అర్బన్ : మాజీ ఎమ్మెల్యే, దివంగత వంగవీటి మోహనరంగా 77వ జయంతి వేడుకలను గురువారం బలిజ కాప్స్ అండ్ రాక్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు రోడ్డులోని రాయల్ సర్కిల్‌లో వంగవీటిరంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు సింగసానివిజయకుమార్, డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదప్రజల కోసం అహర్నిశలు శ్రమించి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి రంగా అని కొనియాడారు. అలాగే అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నానబాల వెంకటేశ్వర్లు, పందుగాయల రమణయ్య, పీఆర్‌పీ వెంకటసుబ్బయ్య, వెంగయ్య పాల్గొన్నారు.



వంగవీటిరంగా, అల్లూరి చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

బ్రెడ్, పండ్లు పంపిణీ

పోరుమామిళ్ల : మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన్‌రంగా జయంతి సందర్భంగా గురువారం రంగా సేవా ట్రస్టు అధ్యక్షులు శ్రీకాంత్ రాయల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ముందుగా రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో బలిజ నాయకులు సీతా వెంకటసుబ్బయ్య, పల్లెంశెట్టి పండరి, తిరుమలశెట్టి సుబ్బారావు, రమణయ్య, భరత్, శ్రీరాములు, నరేష్ పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

బద్వేలు అర్బన్ : కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని బద్వేలు ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఐసీడీఎస్ సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది జూలై 1 నుంచి అమలులోకి వచ్చిన కొత్త చట్టాలైన భారతీయ న్యాయ సంహిత చట్టం, భారతీయ నాగరిక సురక్ష సంహిత చట్టం, భారతీయ సాక్ష్య అభినయ చట్టంలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ జె.రవికుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుబ్బలక్ష్మి, ఐసీటీఎస్ ఆర్‌పీ ప్రజ్వల్, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

దువ్వూరు : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు కొత్త చట్టాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలని చాపాడు ఐసీడీఎస్ సీడీపీఓ సావిత్రమ్మ పేర్కొన్నారు. గురువారం పాత దువ్వూరులోని కోదండరామస్వామి ఆలయంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు, గ్రామమహిళా సంరక్షణ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బ్రిటిష్ కాలం నాటి చట్టాలను మార్చి కొత్త చట్టాలను అమలు చేసిందన్నారు. కడప అడ్మినిస్ట్రేట్ న్యాయవాది మాధవీలత కొత్త చట్టాలతో పాటు గృహ హింస, మహిళా చట్టాలు, బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దువ్వూరు : సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ సావిత్రమ్మ

కొత్త చట్టాలపై అవగాహన

ప్రొద్దుటూరు : కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ జి.సునీత తెలిపారు. స్థానిక మహిళా శక్తిభవన్‌లో గురువారం కొత్త చట్టాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు, గ్రామ, వార్డు సచివాలయాల మహిళా పోలీసులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 జూలై 1 నుంచి మూడు కొత్త చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. ఇండియన్ పీనల్ కోడ్‌ను భారతీయ న్యాయ సంహిత చట్టంగా, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌ను భారతీయ నాగరిక్ సురక్షా సంహిత చట్టంగా, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్‌ను భారతీయ సాక్ష్య అధినయం చట్టంగా రూపొందించారని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్ సీడీపీఓ హైమావతి, సీనియర్ న్యాయవాది ముడిమెల కొండారెడ్డి, అర్బన్ ప్రాజెక్టు సూపర్ వైజర్లు, వార్డు సచివాలయాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

'నీట్'పై న్యాయ విచారణ జరిపించాలి

- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- విద్యాసంస్థల బంద్ విజయవంతం

ప్రొద్దుటూరు కల్చరల్ : విద్యారంగ సమస్యలను పరిష్కరించడంతో పాటు నీట్, నెట్ లీక్‌కు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన దేశవ్యాప్త బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థిసంఘాల నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, నీట్, నెట్ లీకుకు కారణమైన ఎన్‌టీఏ సంస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం ఇవ్వాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు. బంద్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్‌రాజ్, ఏఐఎస్ఎఫ్ నాయకుడు ప్రేమ్, రాయలసీమ విద్యార్థి సంఘం నాయకురాలు హరిత, పీఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓబులేసు, ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు జగన్, ఏఐఎస్‌యా రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, ఆల్ ఇండియా స్టూడెంట్ ఫెడరేషన్ నాయకుడు ప్రేమ్, జాకీర్, లింగమయ్య, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయంతం

మైదుకూరు : మైదుకూరులో గురువారం విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఆల్ ఇండియా స్టూడెంట్స్ యూనియన్ (ఏఐఎస్‌యా) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలను మూసివేయించారు. అనంతరం నీట్ పరీక్ష పేపర్ల లీకేజీపై దర్యాప్తు జరపాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌యా రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ నీట్, యూజీసీ నెట్ పరీక్ష పేపర్లు లీకేజీ కావడం వలన ఎంతో మంది విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వెంటనే ఆయా పేపర్ల లీకేజీపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.



ప్రొద్దుటూరు కల్చరల్ : వైఎస్సార్ ఇంజినీరింగ్ కళాశాల వద్ద బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘ నాయకులు

పోరుమామిళ్ల : నీట్ పరీక్షల్లో అక్రమాలను నిరసిస్తూ, ఎన్‌టీఏ అవకతవకలపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. పోరుమామిళ్ల పట్టణంలోని, మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఎస్ఎఫ్ఐ నాయకులు బంద్ చేయించారు. బంద్‌లో మండల నాయకులు సుమంత్, నాని, కిశోర్, సిద్దు, వంశీ, చారి, సుబాన్, హరిప్రేమ్ పాల్గొన్నారు.

బద్వేలు అర్బన్ : నీట్ పరీక్ష ఫలితాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చేపట్టిన దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.చిన్ని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ హయాంలో ఇప్పటికే 65 సార్లు వివిధ పరీక్షల పేపర్లు లీకేజీ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న కేంద్ర విద్యాశాఖామంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కోరారు. పేపర్ లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మస్తాన్‌షరీఫ్, నాగార్జున, ఉపాధ్యక్షుడు యువరాజ్, రూరల్ అధ్యక్షుడు ఓబుల్‌రెడ్డి, బాలగురయ్య, శంకర్ పాల్గొన్నారు.



మైదుకూరు : ఏఐఎస్‌యా ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు



పోరుమామిళ్ల: పాఠశాల బంద్ చేయడంతో బయటకు వస్తున్న విద్యార్థులు

బ్రహ్మంగారిమఠం : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రా ష్ట్రాలకు స్వేచ్ఛ ఇవ్వకపోవడంతో విద్యారంగం నీరు కారి పోతుందని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ తెలిపారు. గురువారం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, నీట్, నెట్ లీకుకు కారణమైన ఎన్‌టీఏ సంస్థను రద్దు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ ఎన్‌టీఏ లాంటి సంస్థలను రద్దు చేయాలని, నీట్‌పరీక్ష మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల సహాయ కార్యదర్శి సందీప్, మండల నాయకులు అరవింద్, దేవా, కాశి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగిస్తాం

ప్రొద్దుటూరు : స్థానిక మడూరు రింగ్ రోడ్డు పరిధిలోని మైలవరం దక్షిణ కాలువలో భాగమైన కల్లూరు ఉప కాలువ ఆక్రమణలను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గురువారం పరిశీలించారు. సంబంధిత అధికారులతో కలసి కాలువలను పరిశీలించడంతో పాటు నిబంధనల మేరకు కాలువ ఎంత ఉంది, ఏ మేరకు ఆక్రమించారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. పూర్తి సమాచారం సేకరించాక త్వరలో ఆక్రమణలను తొలగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

బీసీజీ టీకాలు వేయించుకోండి

చాపాడు: ప్రజలు క్షయ బారిన పడకుండా బీసీజీ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని మండల ఆరోగ్య విస్తరణాధికారి ఎం.రాఘవయ్య సూచించారు. మండలంలోని అయ్యవారిపల్లె గ్రామ సచివాలయ పరిధిలోని రాజువారిపేటలో గురువారం నిర్వహించిన అడల్ట్ బీసీజీ వాక్సినేషన్ కార్యక్రయాన్ని మండల ఆరోగ్య విస్తరణాధికారి సిబ్బందితో కలసి తనిఖీ చేశారు. అనంతరం జాతీయ మనసిక ఆరోగ్య కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి అపోహలను లోనుకాకుండా బీజీసీ టీకాలు వేయించుకోవాలని కోరారు. సైకియాట్రిక్ సోషల్ వర్కర్ పి.భాస్కర్, హెల్త్ సూపర్ వైజర్లు సరస్వతీ, బాబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

గోపవరం : మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ అన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో గురువారం అన్నిశాఖల అధికారులు, సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎక్కడా డయేరియా వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. డ్రైనేజీ కాలువల్లో పూడికతీతతో పాటు కాలువల్లో బ్లీచింగ్ చల్లించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని సచివాలయాల్లో రిజిస్టర్లను పక్కాగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాధాకృష్ణన్, వైద్యాధికారి మహేశ్వర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవితేజ, ఈఓపీఆర్‌డీ హసీనా, డీటీ చంద్రలీల, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మిదేవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి నాగరాజ

నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి

గోపవరం : ఖరీఫ్‌లో వివిధ పంటలు సాగు చేసే రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.నాగరాజ పేర్కొన్నారు. గురువారం మండలంలోని సాయిక్రిష్ణ ట్రేడర్స్ ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా స్టాకు వివరాలను పరిశీలించారు. లైసెన్స్ గడువు, కాలం తీరిన పురుగు మందులను పరిశీలించారు. ఎరువులు, పురుగు మందులు ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలని, కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఎరువులు కొనుగోలు చేసే రైతుల వివరాలను బయోమెట్రిక్‌లో పొందుపరచాలన్నారు. నాణ్యత లేని విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయించితే కఠిన చర్యలు తీసుకుంటామని దుకాణదారులను హెచ్చరించారు.

కమనీయం.. కల్యాణం



ప్రొద్దుటూరు కల్చరల్ : కల్యాణోత్సవంలో గంగారాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరుడు



బద్వేలు అర్బన్ : ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో గురువారం మాస శివరాత్రి సందర్భంగా అగస్త్యేశ్వరస్వామి, రాజరాజేశ్వరి అమ్మవారి మూలవిరాట్‌లకు విశేష పూజాకార్యక్రమాలను నిర్వహించారు. వేకువజామున స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమార్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం గంగారాజరాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి ఆలయ ప్రాంగణంలోని కాలక్షేప మండప వేదికపై ఆసీనులను చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవోపేతంగా కల్యాణోత్సవాన్ని జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. కాగా శుక్రవారం అమావాస్య సందర్భంగా ఉదయం మృత్యుంజయ హోమం, స్వామివారికి ఉజ్జయిని మహాకాళేశ్వరుని వలే పూజా, అభిషేకం, సాయంత్రం 5.30 గంటలకు భస్మహారతి నిర్వహించనున్నారు.

ముగిసిన వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

బద్వేలు అర్బన్ : స్థానిక సిద్దవటంరోడ్డులోని శ్రీమహాలక్ష్మి గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామి వారికి పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించి చక్రస్నానం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, ధనలక్ష్మి, సభ్యులు అనీత్, ఆలయ ప్రధాన అర్చకులు వీరేశాచార్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల పరిశీలన

బ్రహ్మంగారిమఠం : మండల కేంద్రలోని గురుకుల పాఠశాలలు, హాస్టళ్లను మండల ప్రత్యేక అధికారి నరసింహారెడ్డి, ఎంపీడీఓ, ఆర్‌డబ్ల్యూస్, పంచాయతీ, గ్రామ కార్యదర్శి బృందం పరిశీలించింది. ముందుగా గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో నీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎస్సీ బాలిక హాస్టల్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ శివరుద్రగౌడు, ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప, వార్డెన్లు పాల్గొన్నారు.



హాస్టల్ వార్డెన్లతో మాట్లాడుతున్న అధికారులు